**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 248 సోమవారం, ఏప్రిల్ 7, 2025 ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2




## తెలంగాణలో రబ్బర్‌స్టాంప్ పాలన

హెచ్‌సీయూ
విషయంలో కాంగ్రెస్
ఇంచార్జ్ సూచనలేంటి?:
బండి సంజయ్



## బీజేపీకి ఒక్క చాన్స్ ఇవ్వండి

ఇప్పటివరకు బీఆర్ఎస్,
కాంగ్రెస్ పాలన చూశారు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు,
కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

పార్టీ రాష్ట్ర కార్యాలయంలో
బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

## ట్రిబ్యునల్ విచారణకు నేనూ వస్తా

న్యాయ నిపుణుల
బృందంలో ఉత్సాహం నింపుతా

నీటి కేసుల్లో ఎలాంటి
పురోగతి ఉన్నా నాకు తెలపాలి

కృష్ణా ట్రిబ్యునల్ తెలంగాణ న్యాయవాదుల
బృందంతో సమీక్షలో మంత్రి ఉత్తమ్



# సామాన్యుడి ఇంట సన్నబియ్యంతో భోజనం చేసిన సీఎం రేవంత్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

సారపాకలో ఓ సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంటికి విచ్చేసిన సీఎం

పేదవాడి కళ్లల్లో ఆనందం చూశానంటూ ట్వీట్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మండలంలో ఉన్న సారపాకలో పర్యటించారు. ఈ సందర్భంగా, ఆయన సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధి పొందిన ఒక వ్యక్తి ఇంటికి విచ్చేశారు. సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. వారి జీవన పరిస్థితులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ అనుభవంపై సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియాలో స్పందించారు. పేదవాడి ఇంట కంచంలో సన్నబియ్యం... కళ్లల్లో ఆనందం... స్వయంగా రుచిచూశానని భావోద్వేగభరితంగా వివరించారు. సారపాకలో... స్వయంగా లబ్ధిదారుల ఇంట

(మిగతా 2వ పేజీలో)



# ట్రంప్ టారిఫ్ వార్...

## కేంద్రమంత్రికి లేఖ రాసిన సీఎం చంద్రబాబు



వివిధ దేశాలపై సుంకాలు పెంచిన ట్రంప్

భారత్ పై 27 శాతం టారిఫ్ పెంపు

దేశీయ ఆక్వారంగం కుదేలవుతోందని చంద్రబాబు ఆందోళన

తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ కేంద్రమంత్రి పియూష్ గోయల్ కు లేఖ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధానికి తెరలేపడంతో ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు మొదలయ్యాయి. ఎక్కడో ఉన్న ట్రంప్ విధించిన సుంకాల కారణంగా ఇక్కడ ఏపీలోని ఆక్వారంగం కూడా ప్రభావితమవుతోంది. దీనిపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆయన నేడు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు లేఖ రాశారు. భారత్‌పై అమెరికా 27 శాతం సుంకం విధింపు కారణంగా దేశీయ ఆక్వా రైతులు నష్టపోతున్నారని తన లేఖలో పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వం విధిస్తున్న అధిక సుంకాలను తగ్గించాలని, తద్వారా ఆక్వా ఉత్పత్తులకు మినహాయింపు కల్పించాలని ఆయన ఆ లేఖలో కోరారు. అధిక టారిఫ్ ల వల్ల మన ఆర్డర్లను ఇతర దేశాలు రద్దు చేసుకుంటున్నాయని, దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోల్డ్ స్టోరేజిల్లో నిల్వ చేయడానికి కూడా స్థలం లేదని ఆయన తెలిపారు. రాష్ట్ర జీడీపీలో మత్స్యరంగం ఒక ముఖ్యమైన భాగమని గుర్తు చేస్తూ, ఈ సంక్షోభ సమయంలో

(మిగతా 2వ పేజీలో)



# దేశానికే తలమానికం: ప్రధాని మోదీ

రామేశ్వరం-తాంబరం (చెన్నై) కొత్త రైలు ప్రారంభం.. ఆపై సభలో ప్రసంగం

తమిళ మాధ్యమంలో వైద్యవిద్య అందించాలని స్టాలిన్ ప్రభుత్వానికి సూచన

తమిళనాడుకు భారీగా నిధులు కేటాయిస్తున్నామని స్పష్టికరణ

మోదీ కార్యక్రమానికి గైర్హాజరైన తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై: తమిళనాడులోని రామేశ్వరంలో నూతన పంబన్ రైల్వే వంతెనను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. దేశంలో మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జిగా రికార్డుకెక్కిన ఈ వంతెనను జాతికి అంకితం చేశారు. ఈ వంతెన దేశానికే తలమానికం అని వ్యాఖ్యానించారు. అలాగే రామేశ్వరం-తాంబరం (చెన్నై) కొత్త రైలుకు పచ్చజెండా ఊపారు. వర్టికల్ బ్రిడ్జి గుండా రాకపోకలు సాగించే కోస్ట్‌గార్డ్ షిప్‌ను సైతం ప్రారంభించారు. అనంతరం సభలో పాల్గొన్నారు. ఈ కీలకమైన కార్యక్రమానికి తమిళనాడు సీఎం స్టాలిన్ గైర్హాజరయ్యారు. ఆదివారం ఉదకమండలంలో

(మిగతా 2వ పేజీలో)

# 'కంచ' పోరు ఆగదు

హెచ్‌సీయూ విద్యార్థుల
పోరాటంపై ప్రభుత్వం అపవాదులు
వర్సిటీ తరలింపు,
ఎకో పార్క్ అంటూ కుయుక్తులు
బహిరంగ లేఖలో కేటీఆర్



హైదరాబాద్: కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల అడవిని శాశ్వతంగా కాపాడుకునేందుకు హెచ్‌సీయూ విద్యార్థులు చేస్తున్న అపూర్వ పోరాటంపై ప్రభుత్వం అపవాదులు వేస్తూ, బెదిరింపులకు దిగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. విద్యార్థులు నిస్వార్థంగా, ఉదాత్త లక్ష్యాలతో చేపట్టిన ఈ ఆందోళన అద్భుతమని ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటానికి

(మిగతా 2వ పేజీలో)



# వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం

భద్రాద్రిలో శ్రీరామనవమి వేడుక

పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి

నేడు శ్రీరాముడికి పట్టాభిషేకం

భద్రాద్రి కొత్తగూడెం: దక్షిణ అయోధ్యగా పేరు గాంచిన భద్రాచలంలో శ్రీ సీతారాముల కల్యాణం ఆదివారం వైభవంగా సాగింది. తొమ్మిదేళ్ల తర్వాత సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి శ్రీరామనవమి వేడుకలకు హాజరై జానకి రాములకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ వేడుకను ప్రత్యక్షంగా చూసేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా భద్రాచలం తరలివచ్చారు. జై శ్రీరామ్ నినాదాల మధ్యన సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఉదయం పది గంటల సమయంలో మిథిలా స్టేడియానికి

(మిగతా 2వ పేజీలో)

# దేశానికే తమానికం: ప్రధాని మోదీ



అధికారిక కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉండడంతో తాను రాలేకపోతున్నట్లు ముందుగానే సమాచారం ఇచ్చారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర ప్రభుత్వ తీరుపట్ల ఆగ్రహంతో ఉన్న స్టాలిన్ ప్రధాని మోదీ కార్యక్రమానికి వ్యూహాత్మకంగానే దూరంగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. డీలిమిటేషన్‌పై ప్రజల్లో నెలకొన్న భయాందోళనలు తొలగించాలని ఆయన ఇప్పటికే ప్రధానమంత్రిని కోరారు.

### తమిళంలో సంతకాలు చేయలేరా?

తమిళనాడులో రూ.8,300 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. అనంతరం సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాముడు అందించిన సుపరిపాలన మన దేశ నిర్మాణానికి పునాది అని చెప్పారు. రాముడితో తమిళనాడుకు ఎంతో అనుబంధం ఉందంటూ సంగమ శకం నాటి సాహిత్యాన్ని ప్రస్తావించారు. శ్రీలంక నుంచి గత పదేళ్లలో 3,700 మంది తమిళ జాలర్లను వెనక్కి తీసుకొచ్చామని తెలిపారు. వీరిలో 600 మందిని గత ఏడాది కాలంలోనే తీసుకొచ్చినట్లు వెల్లడించారు. తమిళ మాధ్యమంలో వైద్య విద్య అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి సూచించారు. దీనివల్ల పేదలకు లబ్ధి కలుగుతుందన్నారు. తమిళనాడుకు ఇటీవల 11 నూతన మెడికల్ కాలేజీలు మంజూరు చేసినట్లు వివరించారు. తమిళ భాషను, సంస్కృతి సంప్రదాయాలు, వారసత్వాన్ని ప్రపంచంలో అన్ని మూలలకూ తీసుకెళ్లడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. తమిళనాడు నాయకుల నుంచి తనకు లేఖలు వస్తుంటాయని, కానీ, వాటిపై తమిళ భాషలో సంతకాలు ఉండడం లేదని నరేంద్ర మోదీ ఆక్షేపించారు. కనీసం తమిళ భాషలో సంతకాలు చేయాలని కోరారు.

### నిధుల కేటాయింపులో వివక్ష లేదు

తమిళనాడు మత్స్యకారులు కష్టపడి పనిచేస్తారని ప్రధానమంత్రి ప్రశంసించారు. 'పీఎం మత్స్య సంపద యోజన' కింద తమిళనాడుకు గత ఐదేళ్లలో భారీగా నిధులు కేటాయించామని చెప్పారు. మత్స్యకారులకు ఆధునిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సీవీడ్ పార్కులు, ఫిషింగ్ హార్బర్లు, ల్యాండింగ్ సెంటర్ల కోసం రూ.వందల కోట్లు ఖర్చు చేస్తున్నామని ఉద్ఘాటించారు. తమిళనాడుకు నిధుల కేటాయింపులో ఎలాంటి వివక్ష లేదని తేల్చిచెప్పారు. 2014 కంటే ముందు పదేళ్లలో కేటాయించిన దాని కంటే గత పదేళ్లలో మూడురెట్లు ఎక్కువ నిధులు తమిళనాడుకు ఇచ్చామని వివరించారు.

# వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం

తీసుకొచ్చారు. ముందుగా కల్యాణ వేడుకకు ఎలాంటి విఘ్నాలు కలగకుండా విష్వక్సేన పూజ చేశారు. ఆ తర్వాత పుణ్యావాచనం, శ్రీయోద్వాహం, యోక్త్రాబంధనం, అలంకరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 12:01 గంటల సమయంలో అభిజిత్ లగ్నంలో వధూవరులైన సీతారాముల శిరస్సుపై జీలకర్ర, బెల్లం ఉంచారు. 12:13 గంటల సమయంలో మాంగళ్య ధారణ జరగగా ఆ తర్వాత తలంబ్రాల వేడుక నిర్వహించారు. చివరిగా మధ్యాహ్నం 12:36 గంటల సమయంలో హారతి ఇవ్వడంతో పెళ్లి తంతు ముగిసింది. సీఎంతో పాటు ఆయన సతీమణి గీత, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, కొండా సురేఖ, పలువురు ప్రజాప్రతినిధులు ఈ వేడుకకు హాజరయ్యారు. సోమవారం శ్రీరాముడి పట్టాభిషేకం జరగనుంది. కల్యాణం ముగిసిన మరుసటి రోజు భద్రాచలంలో శ్రీరాముడికి పట్టాభిషేకం జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ వేడుకలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా రానున్నారు.

### తలంబ్రాలపై శ్రీరామ నామం

జనగామ: జనగామకు చెందిన కె.శ్రీలత శ్రీరామ నవమిని పురస్కరించుకొని వారం రోజులు కష్టపడి 5,100 బియ్యం గింజల (తలంబ్రాలు)పై శ్రీరామ సూక్ష్మ అక్షరాలు రాసి వేద పండితులకు అందజేశారు.

### భక్తులకు ట్రాఫిక్ ఇక్కట్లు..

ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2:20 గంటల వరకు మొత్తంగా 3.20 గంటల పాటు ముఖ్యమంత్రి భద్రాచలంలో ఉన్నారు. ఈ సందర్భంగా పోలీసుల ఆంక్షలు భక్తులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశాయి. 3:30 గంటలకు ఆంక్షలు ఎత్తివేయడంతో ఒక్కసారిగా రోడ్లపైకి వచ్చిన వాహనాలతో పట్టణంలో అనేక చోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.



### రాములోరికి తలంబ్రాలు సమర్పించిన ముస్లిం అధికారి

రాయికల్: జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో శ్రీసీతారాముల కల్యాణ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ నుంచి తలంబ్రాలు తీసుకొచ్చే ఆనవాయితీ ఉంది. అయితే స్థానిక తహసీల్దార్ ఖయ్యూం ఈ గ్రామానికి స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్నారు. దీంతో ఆదివారం ఆయన కులమత భేదాలను పక్కనపెట్టి తలంబ్రాలను తీసుకొచ్చి రాములోరి వివాహంలో పాల్గొన్నారు.

# ట్రిబ్యునల్ విచారణకు నేనూ వస్తా

**న్యాయ నిపుణుల బృందంలో ఉత్సాహం నింపుతా**

**నీటి కేసుల్లో ఎలాంటి పురోగతి ఉన్నా నాకు తెలపాలి**

**కృష్ణా ట్రిబ్యునల్ తెలంగాణ న్యాయవాదుల బృందంతో మంత్రి ఉత్తమ్**



హైదరాబాద్: కృష్ణా నదీ జలాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న వాటాలను ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు పంపిణీ చేసేందుకు జస్టిస్ బ్రిజేష్ కుమార్ నేతృత్వంలోని కృష్ణా ట్రిబ్యునల్%-%2 నిర్వహిస్తున్న విచారణకు స్వయంగా హాజరై రాష్ట్రం తరఫున మరింత బలంగా వాదనలు వినిపించేలా న్యాయవాదుల్లో ఉత్సాహం నింపుతానని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ నేతృత్వంలో కృష్ణా ట్రిబ్యునల్%-%2 ఎదుట రాష్ట్రం తరఫున వాదనలు వినిపిస్తున్న న్యాయవాదుల బృందంతో ఆదివారం ఆయన జలసౌధలో సమావేశమయ్యారు. న్యాయవాదుల బృందానికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. డేటా కలెక్షన్, క్షేత్ర స్థాయి సమాచారం, పిటిషన్ల రూపకల్పనలో పూర్తి సహకారం అందించాలని నీటిపారుదల శాఖను ఆదేశించారు. న్యాయవాదులకు అవసరమైన రవాణా, బస సదుపాయాలను కల్పించాలని కోరారు. ట్రిబ్యునల్ విచారణ సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహాలపై న్యాయ నిపుణులతో చర్చించి, పలు సూచనలు చేశారు. తెలంగాణ వాదనలు కేవలం గణాంకాలకు సంబంధించినవి కాదని, న్యాయం కోసం జరిపే పోరాటమని తెలిపారు. నీటి కేటాయింపులో జరిగిన అన్యాయాన్ని సరిచేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని స్పష్టంచేశారు.

### పూర్తి సన్నద్ధతతో ఉన్నాం: న్యాయ బృందం

ఇటీవల జరిగిన విచారణ సందర్భంగా ట్రిబ్యునల్ ఎదుట వినిపించిన వాదనలను సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ మంత్రికి వివరించారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో జరగనున్న విచారణ కోసం పూర్తి సన్నద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రానికి న్యాయమైన నీటి కేటాయింపుల కోసం చేస్తున్న వాదనను బలపరిచే వివిధ రకాల సమాచారాన్ని ట్రిబ్యునల్‌కు అందజేసినట్టు తెలియజేశారు. తెలంగాణ భూభాగంలో కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంతోపాటు రాష్ట్ర జనాభా, సాగునీటి సరఫరా సామర్థ్యం వంటి అంశాలను గమనంలోకి తీసుకుని కేటాయింపులు జరపాలని ట్రిబ్యునల్ ఎదుట వాదిస్తున్నట్లు వెల్లడించారు. కృష్ణా, గోదావరి జల వివాదాల విషయంలో న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులతో పాటు రాష్ట్రం దాఖలు చేసిన అప్పీళ్ల తాజా స్థితిగతులను మంత్రి ఉత్తమ్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పురోగతి ఉన్నా తక్షణమే తనకు తెలియజేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. సమీక్షలో నీటిపారుదల శాఖ సలహాదారులు ఆదిత్యనాథ్‌దాస్, ఈఎన్‌సీ(జనరల్) జి.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి వెన్నెముక: మోదీ



న్యూఢిల్లీ: బీజేపీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పార్టీ కార్యకర్తలకు ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో వరుసగా పోస్టులు చేశారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని స్పష్టంచేశారు. వారంతా క్షేత్రస్థాయిలో చురుగ్గా పని చేస్తున్నారని, సుపరిపాలన ఎజెండాను ప్రజల్లోకి తీసుకెళ్తు న్నారని పేర్కొన్నారు. అవిశ్రాంతంగా శ్రమిస్తున్న కార్యకర్తలను చూసి తాను గర్వపడుతున్నానని చెప్పారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని గుర్తుచేశారు. కార్యకర్తల శక్తి, ఉత్సాహం తనకు ఎంతగానో స్ఫూర్తినిస్తున్నాయని వివరించారు. దేశ ప్రజలు బీజేపీలో సుపరిపాలన ఎజెండాను దర్శిస్తున్నారని, ఎన్నికల్లో పార్టీకి లభిస్తున్న చరిత్రాత్మక విజయాలే ఇందుకు తార్కాణమని ఉద్ఘాటించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో అన్ని రకాల ఎన్నికల్లో బీజేపీ అప్రతిహత విజయాలతో దూసుకెళ్తోందని హర్షం వ్యక్తం చేశారు. సమాజ సేవకు, దేశ సర్వతోముఖాభివృద్ధికి బీజేపీ ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని వెల్లడించారు. గత కొన్ని దశాబ్దాలుగా పార్టీని బలోపేయడానికి కంకణబద్ధులై పనిచేస్తున్న కార్యకర్తల సేవలను గుర్తు చేసుకోవాల్సిన సందర్భం ఇదేనని పేర్కొన్నారు. దేశ ప్రగతి కోసం మనమంతా పూర్తి అంకితభావంతో పనిచేయాలని, వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించుకోవాలని మోదీ పిలుపు నిచ్చారు.

## బండి సంజయ్‌కు టీపీసీసీ స్ట్రాంగ్ కౌంటర్

హైదరాబాద్: కేంద్ర మంత్రి, ఎంపీ బండి సంజయ్ కు టీపీసీసీ స్ట్రాంగ్ కౌంటరిచ్చింది. నోటికొచ్చింది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని, బండి సంజయ్ ఖబర్దార్ అంటూ హెచ్చరించారు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ మేరకు మహేష్ కుమార్ గౌడ్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.' దమ్ముంటే బీసీల 42 శాతం రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్లో చేర్చేలా చట్టబద్ధత కోసం ప్రధానిని ఒప్పించే దమ్ముందా?,లి ఢిల్లీ పెద్దలకు భయపడే తెలంగాణ బిజెపి నేతలు బీసీల ధర్నాకు మొహం చాటేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఢిల్లీ పెద్దలకు గులాం గిరి చేసిన పనులు మర్చిపోయావా బండి సంజయ్. రాష్ట్ర అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి చెప్పులు మోసిన చరిత్ర నీది నోటికొచ్చింది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. కాంగ్రెస్ పార్టీ అనేది జాతీయ పార్టీ. ఏదైనా సమిష్టి నిర్ణయాలు ఉంటాయి. అసెంబ్లీ పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల వలె స్థానిక సంస్థలు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీ బిఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేకనే రహస్య మిత్రులు బిఆర్ఎస్ తో చీకటి ఒప్పందం. బండి సంజయ్ లో రోజురోజుకు అభద్రత భావం పెరిగిపోతుంది. మోదీ, అమిత్ షా అనుమతి లేకుండా కనీసం టిఫిన్ కూడా చెయ్యడు. సొంత పార్టీ కార్యకర్తలే బండి సంజయ్ వైఖరిపై గుర్రుగా ఉన్నారు. అధ్యక్ష పదవి రాదని తెలిసి బండి సంజయ్ ఆగమాగం అయితుండు. గుర్తింపు కోసమే తాను కేంద్రమంత్రిని అని మర్చిపోయి దిగజారి బండి సంజయ్ మాట్లాడుతుండు. బీజేపీలో ఉనికి కోసం బండి సంజయ్ ఆరాటం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి బండి సంజయ్ కి కనిపించకపోవడం విడ్డూరం. సుదీర్ఘ కాలం అయినా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నియామకం చేసుకోలేని బీజేపీకి కాంగ్రెస్ హై కమాండ్ గురించి మాట్లాడే హక్కే లేదు. సీఎం రేవంత్ రెడ్డి పూర్తి పట్టు సాధించి బట్టే బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం లభించిందని అవగాహన లేకుండా బండి మాట్లాడుతున్నారు.

# సామాన్యుడి ఇంట సన్నబియ్యంతో భోజనం చేసిన సీఎం రేవంత్

సహపంక్తి భోజనం చేసి పథకం అమలును స్వయంగా పరిశీలించానని వెల్లడించారు. అంతకు ముందు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలంలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అక్కడ ఆయన స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు.

# ట్రంప్ టారిఫ్ వార్... కేంద్రమంత్రికి లేఖ రాసిన సీఎం చంద్రబాబు

ఆక్వా రైతులకు అండగా ఉండాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. ఆక్వా రైతులు గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చిన చంద్రబాబు, ఈ సమస్యను పరిష్కరించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# 'కంచ' పోరు ఆగదు

కలిసి వచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు విద్యార్థులు, పర్యావరణ కార్యకర్తలు, ప్రజలకు ఆయన బహిరంగ లేఖ రాశారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ దళారిలా ఆర్థిక ప్రయోజనాల కోసం ఆలోచించకుండా, భవిష్యత్ కోసం కంచ గచ్చిబౌలి స్థలం వేలాన్ని విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజల దృష్టి మరల్చేందుకు ఎకో పార్క్ ఏర్పాటు, యూనివర్సిటీ తరలింపు వంటి ప్రతిపాదనలను ముందుకు తెస్తోందని ఆరోపించారు. 50 ఏళ్లకు పైగా సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ పరిరక్షణకు, విజ్ఞానానికి కేంద్రంగా నిలిచిందని, ఎకో పార్క్ కన్నా గొప్పగా ఈ క్యాంపస్ పర్యావరణ సమతుల్యతను కాపాడుతోందన్నారు. 400 ఎకరాల పర్యావరణాన్ని కాపాడేందుకు పోరాటం ఇంకా మిగిలే ఉందని, ప్రభుత్వ బెదిరింపులను, దుష్ప్రచారాన్ని ఎదుర్కొని ముందుకు సాగాలని విద్యార్థులు, పర్యావరణవేత్తలు, ప్రజలకు పిలుపునిచ్చారు. 400 ఎకరాల పరిరక్షణకు బీఆర్ఎస్ కట్టుబడి ఉందని, విద్యార్థులకు అండగా నిలుస్తుందని కేటీఆర్ హామీ ఇచ్చారు. వేలం వేసే ప్రయత్నాన్ని విరమించుకుంటున్నట్లు ప్రభుత్వం ప్రకటించేదాకా పోరాటాన్ని కొనసాగిద్దామని చెప్పారు.



# బీజేపీకి ఒక్క చాన్స్ ఇవ్వండి

**ఇప్పటివరకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలన చూశారు**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి**

**పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం**

హైదరాబాద్: రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీకి ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడాలని ప్రజలను కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి కోరారు. ఇప్పటివరకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు అవకాశం ఇచ్చారని, ఒక్కసారి బీజేపీకి కూడా అవకాశం ఇస్తే పారదర్శక పాలన ఎలా ఉంటుందో చూపిస్తామని అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకుని ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించా రు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేయటం.. భారతదేశ గౌరవాన్ని పెంచటం, అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను నిలబెట్టడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. రైల్వేస్టేషన్‌లో చాయ్ అమ్ముకున్న సాధారణ వ్యక్తి కుమారుడిని ఈ దేశానికి ప్రధానిని చేసిన ఘనత బీజేపీకే దక్కిందని తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో మూడు దఫాలుగా అత్యంత సమర్ధవంతమైన, పారదర్శక పాలనను బీజేపీ అందిస్తోందని తెలిపారు. బీజేపీవైపు చూస్తున్న తెలంగాణ ప్రజలు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యాయని కిషన్‌రెడ్డి విమర్శించారు. అందుకే ప్రజలు బీజేపీవైపు చూస్తున్నారని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో 77 లక్షల మంది తెలంగాణ ప్రజలు బీజేపీకి అండగా నిలిచారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో 2 స్థానాల్లో విజయం అందించారని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీజేపీ గెలుపు తథ్యమని ధీమా వ్యక్తంచేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

### మజ్లిస్ ఆగడాలను అరికడతాం

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎంఐఎంను పెంచి పోషిస్తున్నాయని కిషన్‌రెడ్డి విమర్శించారు. జీహెచ్ఎంసీ స్థానిక సంస్థల ఎన్నికల్లో మజ్లిస్ పార్టీని గెలిపించేందుకు ఆ రెండు పార్టీలు పోటీపడుతున్నాయ ని ఆరోపించారు. మర్రి చెన్నారెడ్డిని సీఎం పదవి నుంచి దించేందుకు మజ్లిస్ హైదరాబాద్‌లో కల్లోలం సృష్టించిందని, తీగలగుట్ట వద్ద 400 మంది దళితులు, హిందువులపై హత్యాకాండకు ఒడిగట్టిందని ఆరోపించారు. మజ్లిస్ దౌర్జన్యాల వల్ల పాతబస్తీ నుంచి హిందువులు వలస పోతున్నారని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే మజ్లిస్ పార్టీ ఆగడాలను అడ్డుకుంటుందని ప్రకటించారు. 14వ తేదీ వరకు బీజేపీ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించాలని, పార్టీ కార్యకర్తలు తమ ఇళ్లపై పార్టీ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. 14 నుంచి 22 వరకు అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను ఘ నంగా నిర్వహించాలని సూచించారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కే.లక్ష్మణ్ మాట్లాడుతూ.. తెలంగాణలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏర్పడాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.

# తెలంగాణలో రబ్బర్‌స్టాంప్ పాలన

**హెచ్‌సీయూ విషయంలో**

**కాంగ్రెస్ ఇంచార్జ్ సూచనలేంటి?: బండి సంజయ్**

కరీంనగర్: తెలంగాణలో రబ్బర్ స్టాంప్ పాలన కొనసాగుతోందని ఎద్దేవా చేశారు కేంద్రమంత్రి బండి సంజయ్. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన మీద పట్టులేకుండా పోయింది. రాష్ట్ర మంత్రులను ఏఐసీసీ నిర్ణయించడం ఏంటి? అని ప్రశ్నించారు. అలాగే, ఎంఐఎంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్ తాజాగా కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ..'ఢిల్లీలో వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఓటు వేసింది. తెలంగాణను మజ్లీస్‌కు అంటగట్టడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ యత్నిస్తున్నాయి. మజ్లీస్ కబంధ హస్తాల నుండి తెలంగాణను కాపాడమే మా లక్ష్యం. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం బీజేపీదే. రేషన్ బియ్యానికి కేంద్రం 37 రూపాయలు ఖర్చు పెడితే రాష్ట్రం 10 రూపాయలు ఖర్చు చేస్తోంది. తెలంగాణాలో ఇచ్చే రేషన్ బియ్యం మోదీ ఇస్తున్నవే. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మేము బియ్యానికి పది రూపాయలు ఖర్చు బెడుతున్నామని చెబుతున్నారు. కేంద్రం అన్ని రాష్ట్రాలను సమానంగా చూస్తుంది. ముఖ్యమంత్రికి పాలన మీద పట్టు లేకుండా పోయింది. ముఖ్యమంత్రి రబ్బర్ స్టాంపుగా మారాడు. రబ్బర్ స్టాంపు పాలన తెలంగాణాలో కొనసాగుతోంది. రాష్ట్ర మంత్రులను ఏఐసీసీ నిర్ణయించడం ఏంటి?. హెచ్‌సీయూ విషయంలో మంత్రులు ఏం చేయాలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ సూచనలు ఇవ్వడం ఏంటి?. తెలంగాణాలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే అవినీతి రహిత రాష్ట్రంగా కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ అవినీతి పాలన అంతమొందించాల్సిన సమయం ఆసన్నమైంది' అంటూ ఘాటు విమర్శలు చేశారు.

# భద్రాద్రిలో అశేష జన సందోహం మధ్య అంగరంగ వైభవంగా జరిగిన సీతారాముల కళ్యాణం.

**విశ్వావసుప్రభావమో ముఖ్యమంత్రి రేవంత్ అదృష్టమో.**

**భారీ సంఖ్యలో భద్రాద్రి వచ్చిన భక్తులు.**

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 6 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం ఈరోజు విశ్వావసు నామ సంవత్సర చైత్ర శుద్ధ నవమి పునర్వసు నక్షత్రం, అభిజిన్ శుభ లగ్నంలో భద్రాచలం దివ్య క్షేత్రంలో ఏప్రిల్ 6వ తేదీ శనివారం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి దంపతులు ప్రభుత్వ పక్షాన ముత్యాల తలంబ్రాలు, పట్టు పీతాంబరాలు, భక్తి శ్రద్ధలతో శ్రీ సీతారాములకు సమర్పించారు. తెలుగువారికి సీతారాములపై ఉన్న విశ్వాసమో లేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు చేసుకున్న పుణ్యమో, ఈ ఏడాది శ్రీరామ నవమికి సీతారాముల కళ్యాణం తిలకించి తరించడానికి ఉభయ తెలుగు రాష్ట్రాలు, ఒరిస్సా, చత్తీస్గఢ్ ఇతర రాష్ట్రాల నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు భద్రాచలం చేరుకున్నారు. ఎక్కడ చూసినా భక్తజనంతో రామాలయం చుట్టుపక్కల ప్రదేశాలలో భక్త జనంతో భద్రాచలం ప్రధాన వీధులు కిక్కిరిసిపోయాయి. సీతారాముల కళ్యాణం దర్శించు నిమిత్తం భద్రాచలం చేరుకున్న భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం గోదావరి స్నాన ఘట్టాల వద్ద ఉన్న వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారిని, ఆంజనేయ స్వామి వారిని ముందుగా దర్శించుకున్నారు. అనంతరం వేలాదిమంది భక్తులు సీతా రాముల కళ్యాణం తిలకించునిమిత్తం మిథిలా నగర్ స్టేడియంలో ఉన్న కళ్యాణమంట పానికి చేరుకున్నారు. కళ్యాణ మండపంలో అర్చకుల చే నిర్వహించబడుతున్న సీతారాముల కళ్యాణ క్రతువును చూస్తున్న భక్తులు ఆనంద




పరవశ%శీ% తోజైశ్రీరామ్ జై జై భద్రాచలం కళ్యాణ సీతా రామ్ అంటూ భక్తులు పెద్ద పెట్టున శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని స్మరించుకున్నారు. ఇది ఇలా ఉండగా భద్రాచలం రామాలయంలో సీతారాముల కళ్యాణం లో అసత్య గోత్ర ప్రవరలు వల్లిస్తున్నారని భక్తులు ఆవేదన చెందుతున్నప్పటికి, ఈ వివాదం ఉన్నత న్యాయస్థానం లో నడుస్తున్న ఈ సమయంలో శ్రీరామనవమి సందర్భంగా శనివారం జరిగిన సీతారాముల కళ్యాణంలో దేవాదాయ మంత్రి సమక్షంలో సీతారాముల ప్రవరలు వల్లిస్తూ వరునిగా ఏక పత్నీవ్రతుడైన శ్రీరాముని పేరు చెప్పకుండా వరునిగా రామనారాయణుడు అని చెప్తూ మహాసాధ్వి సీతామాతకు తీవ్ర అపచారం జరగడంతో వేలాది మంది భక్తులు తీవ్రమైన ఆవేదనకు గురైనారు. అంతా బాగున్నా అదృష్టం బాగా లేనట్లుగా, భారీ సంఖ్యలో వచ్చిన భక్తులు, సీతారాముల కళ్యాణం తిలకిస్తున్న సమయంలో వరునిగా శ్రీరామునికి బదులు నారాయణుని పేరు చెప్పడంతో భక్తులు ఆవేదనకు



గురయ్యారు.భద్రాద్రిలోఅత్యంత వైభవంగా జరిగిన సీతారాముల కళ్యాణం లో ముఖ్యమంత్రి గౌ.శ్రీ రేవంత్ రెడ్డి దంపతులు, ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క దంపతులు, దేవాదాయ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, రెవెన్యూ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, దేవాదాయ కమిషనర్ శ్రీధర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ శ్రీ బి ఆర్ నాయుడు,ఉమ్మడి ఖమ్మంజిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, రామాలయ అర్చకులు, వేద పండితులు వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగినప్పటికీ, కళ్యాణ క్రతువులను భక్తులకు వివరించి విశదీకరించే వ్యాఖ్యాతలు లేకపో వడంతో భక్తులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. సర్వేజనా సుఖినోభవంతు ఓంశాంతిశాంతిశాంతిహి.

# హుజురాబాద్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలు

**-భారతీయ జనతా పార్టీకి కార్యకర్తలే వెన్నెముక**

**భారతీయ జనతా పార్టీకి కార్యకర్తలే బలం..**

**-బీజేపీ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు..**

జనసముద్రం న్యూస్:(ఏప్రిల్ 06)హుజురాబాద్.భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బీజేపీ హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ...1980లో భారతీయ జనతా పార్టీ స్థాపించినప్పుడు రెండు ఎంపీ స్థానాలతో మొదలుకొని ఈరోజు కేంద్రంలో బలమైన ప్రభుత్వంగా మరియు 21 రాష్ట్రాలలో అధికారంలో ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు.ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా ఈరోజు భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందన్నారు. ప్రధానిగా నరేంద్ర మోడీ గారు ప్రమాణస్వీకారం చేసిన తర్వాత దేశ హితం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు.370 ఆర్టికల్ రద్దు రామ మందిర నిర్మాణం,పౌరసత్వ సవరణ చట్టం,ట్రిపుల్ తలాక్ రద్దు,ఆత్మ నిర్భర్ భారత్,దేశ రక్షణ దేశ భద్రత విషయంలో ముందుండటం,కార్మిక సంస్కరణలు,నగదు బదిలీ,ఆర్థిక సంస్కరణలు,రైతు సంక్షేమం,పేదల సంక్షేమ పథకాలు,నూతన విద్యా విధానం,సంస్కృతి సాంప్రదాయాల కళను పెంచడం,అవినీతి రహిత సమాజాన్ని తయారు చేయడం కొరకు కృషి చేయడం ఎన్నో రకాల సంస్కరణలు తీసు కొచ్చారానన్నారు. మహనీయుల యొక్క జీవిత చరిత్రను పునికిపిచ్చుకొని పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి



ఒక్కరు కృషి చేయాలన్నారు. రానున్న హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికలలో కాషాయ జెండా ఎగరడానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గంగిశెట్టి రాజు,పైళ్ల వెంకటరెడ్డి,నల్ల సుమన్,గంగిశెట్టి ప్రభాకర్,తూముల శ్రీనివాస్,అంకటి వాసు,నరాల రాజశేఖర్,తిప్పబత్తిని రాజు, కొల్లిపాక వెంకటేష్, కొలిపాక శ్రీనివాస్,కొడిమ్యాల పవన్, బోరగాల సారయ్య,గంట సంపత్,నరేండ్ల ప్రవీణ్,మునిగంటి నాగరాజు,ములుగురి నాగరాజు,ఆవుల సదయ్య,గుర్రం సంతోష్,తాళ్లపల్లి హరీష్,పల్లె వీరయ్య,తేలుకుంట్ల శ్రీనివాస్,కెక్కెర రేణుక,గూడూరి రాంరెడ్డి,యాట రాజేష్ కన్నా,గరిగే శివకృష్ణ, ములుగురి అభి తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి ఆశయ సాధనకు స్నేహితుల కృషి

**- 'జే.ఎస్.ఆర్. ఫౌండేషన్' పేరుతో ఐదేళ్ళుగా సేవా కార్యక్రమాలు**

**- రక్తదానం, అన్నదానంతో పాటు పలు సేవలు**

**- శ్రీరామవమికి భద్రాద్రి వచ్చే భక్తులకు పానకం, మజ్జిగ, పులిహోర పంపిణీ**

జనసముద్రం ఏప్రిల్ 6 (భద్రాచలం) : బూర్గంపహాడ్ మండలంలోని సారపాక తాళ్లగొమ్మోరుకు చెందిన జమ్మి షణ్ముఖరావు ఊహ తెలియని వయస్సులో గోదావరి నదిలో మునిగి మృత్యువాత పడ్డాడు. జమ్మి షణ్ముఖరావు జ్ఞాపకార్థం 'జే.ఎస్.ఆర్. ఫౌండేషన్'ను ఏర్పాటు చేసి 5 సంవత్సరాలుగా సోదరుడు సాయిరాంతో పాటు స్నేహితులు బండారి జస్వంత్, వల్లపు రోహిత్, ముత్యాలు జై చరణ్, ప్రవీణ్, భరత్, బొల్లం మహేష్, జమ్మి పవన్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయంతో పాటు అవసరమైన వారికి రక్తదానం, పేదలకు అన్నదానం వంటి కార్యక్రమాలు చేపడుతూ ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందుతున్నారు. ప్రతి ఏడాది శ్రీరామనవమి వేడుకలకు భక్తులకు ఆహారం, పులిహోరా, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేస్తూ తమ స్నేహితుడిపై ఉన్న మమకారాన్ని చాటుతున్నారు. జమ్మి షణ్ముఖరావు ఆశయ సాధన కోసం, ఆపదలో ఉన్న వారికి సహాయం చేసేందుకు మా మిత్ర బృందం ఎళ్ళవేళలా సిద్ధంగా ఉంటుందని మిత్రులు చెప్పడం విశేషం. సుదూర ప్రాంతాల నుండి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి కళ్యాణానికి వచ్చే



భక్తులకు పానకం, మజ్జిగ, మంచినీరు, పులిహోర ప్రసాదం అందిస్తున్నట్లు తెలిపారు. భద్రాచలం ముఖద్వారం సారపాక ఆర్చి దగ్గర ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమికి భక్తుల కోసం చేస్తున్న మా ఈ ప్రయత్నం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. మున్ముందు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామ న్నారు. ఈ కార్యక్రమంలో జెఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, జమ్మి షణ్ముఖరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భూదాన్ పోచంపల్లి పట్టణ,మండలంలోని రైతాంగానికి వెంటనే రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలి

**రైతాంగానికి ఇచ్చిన ప్రభుత్వ హామీలను అమలు చేయాలి**

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్**

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.06)

జనసముద్రం న్యూస్ భూధాన్ పోచంపల్లి పట్టణ,మండలంలోని రైతాంగానికి వెంటనే రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని,ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం రోజున సిపిఎం పోచంపల్లి పార్టీ కార్యాలయంలో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం పట్టణ కమిటీ సభ్యురాలు బేతి కమలమ్మ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము 2024 వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయలేదని,యాసంగి పంట కోతకు వచ్చినా నేటికీ భూదాన్ పోచంపల్లి పట్టణం,మండలంలోని రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వకపోవడం చాలా ధారణమని అన్నారు.రైతులు అనేక రకాలైన అప్పులు చేసి పంటకు పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేస్తే మూసీ జల కాలుష్యంతో అనేక రోగాలతో సరిగా పంట పండగ,పండిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో పెట్టిన పెట్టుబడి ఎల్లక అప్పుల పాలవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.ప్రభుత్వము పోచంపల్లి పట్టణ మండల రైతాంగ మీద ఎందుకు ఇంత వివక్షత చూపుతున్నది నర్సింహ ప్రశ్నించారు.ఇప్పటికైనా వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వము రాష్ట్రంలో కౌలు రైతులకు రైతు భరోసా అమలు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారని కానీ మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆ ప్రస్తావనేలేదని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం రుణమాఫీ కాని రైతులందరికీ రుణమాఫీ




చేయాలని,నాణ్యతలేని కల్తీ విత్తన వ్యాపారాన్ని అడ్డుకొని నాణ్యత గల విత్తనాలను రైతులకు సబ్సిడీపై అందించాలిని నర్సింహ సూచించారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి,పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్,పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి,బుగ్గ లక్ష్మయ్య,పోన్నమోని కృష్ణ,బెతి కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ రాజన్న వరుడిగా హిజ్రాల వివాహం

జన సముద్రం న్యూస్:(ఏప్రిల్ 06) రాజన్న సిరిసిల్ల జిల్లా-వేములవాడ. వేములవాడ రాజన్నను వరుడుగా భావించి వివాహమాడడం ఏళ్లుగా కొనసాగుతున్న ఆనవాయితీ ఏటా శ్రీరామనవమి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ కళ్యాణ మహోత్సవా నికి హాజరైన హిజ్రాలు జోగినీలు శివుడిని వరుడుగా భావించి వివాహం చేసుకుంటారు. మంగళసూత్రం ధరించి తలంబ్రాలు పోసుకుంటూ సంతోషంగా గడుపుతారు రాష్ట్రంలోని వేములవాడ రాజన్న సన్నిధిలో మాత్రమే శ్రీరామనవమి సందర్భంగా ప్రతి సంవత్సరం జరిగే తంతు....ప్రతి ఏట శ్రీరామనవమి రోజు జరిగే సీతారాముల కళ్యాణంలో శివపార్వతులు జోగినిలు,హిజ్రాలు పాల్గొంటారు.వీరంతా సాంప్రదాయబద్ధంగా పట్టు చీరలు,ఆభరణాలు ధరించి స్త్రీల కంటే అందంగా ముస్తాబై కల్యాణానికి హాజరవుతారు.తమకు తాము శ్రీ రాజరాజేశ్వర స్వామికి భార్యలుగా భావించి వివాహం బంధంలోకి ప్రవేశిస్తారు.నెత్తిన జీలకర్ర బెల్లం చేతిలో త్రిశూలం మెడలో మంగళసూత్రం ధరించి పెళ్లి వేడుకలు జరుపుకోవడం విశేషం.రాజన్న ఆలయ ఆవరణలో జరిగే ఈ ప్రక్రియను ఆత్మవివాహంగా పరిగణిస్తారు.ఈ వేడుకలు అనంతరము శివపార్వతులు జోగిని లో హిజ్రాలు సమాజం భగవంతుని ఆశీస్సులను కోరుకుంటారు.హిజ్రాలను సమాజంలో ఒంటరిగా కాకుండా సమానంగా చూడాలన్నదే దీనికి సంకేతం.







# పొనకల్ పట్టణంలో అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 6 ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండలంలోని ప్రధాన పట్టణమైన పొనకల్ పట్టణంలో రామాలయం లో సీతారాముల కళ్యాణం కులమతాలకు అతీతంగా రాజకీయాలకు వర్గాలకు అతీతంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆదివారం రోజున శ్రీరామనవమి సందర్భంగా ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా రాంనగర్ లోని రామాలయం సన్నిధి ముందు కళ్యాణ ఉత్సవాన్ని జరిపించారు ఈ కళ్యాణోత్సవానికి వేలాది గా భక్తులు తరలివచ్చారు పట్టణ వాసులే కాకుండా మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రజలు కళ్యాణోత్సవానికి విశేష స్పందనగా వచ్చి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగ గా సందర్శించారు.



# శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్**

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

కలియుగ దైవం శ్రీ రాములవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ఆకాంక్షించారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని రామాలయంలో మరియు మండలంలో చిట్యాలపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీరాముడి కరుణ కటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ శాంతులతో జీవించాలని ఆ శ్రీరాముణ్ణి వేడుకుంటూ మొక్కుకున్నట్టు ఛైర్మెన్ ప్రకటలో తెలిపారు. వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు

జన సముద్రం న్యూస్ భీమారం ఏప్రిల్ 6: శ్రీరామనవమి కార్యక్రమాన్ని పురస్కరించుకొని భీమారం కోదండ రామాలయంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ రాముని కృప ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో జీవించాలని, తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు, వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు

# బిజెపికి కార్యకర్తలే బలం

### కార్యకర్తలు నిస్వార్థంగా పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ

### ప్రతి బిజెపి కార్యకర్త ఒక సైనికుడు తో సమానం







మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఏప్రిల్.06)జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భ దినోత్సవ వేడుకల సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శోభా రెడ్డిలి గారితో కలిసి ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరించి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ దిన్ దయాల్ ఉపాధ్యాయ స్మరించుకొని మిఠాయిని పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపికి కార్యకర్తలే బలమని ప్రతి కార్యకర్త ప్రజా ప్రతినిధి కావాలనే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లాలని అప్పుడే పార్టీకి మరింత బలం చేకూరుతుందని అన్నారు.భారతీయ జనతా పార్టీ జాతీయ భావం పెంపొందించే ఉద్దేశంతో ఏర్పదిందని,దేశం కోసం ధర్మం కోసం నిరంతరం తపించేవారు బిజెపిలో పని చేస్తారని అన్నారు.చిట్ట చివరి వ్యక్తికి కూడా కేంద్ర ప్రభుత్వ పథకాలు అందాలనేదే బిజెపి ఉద్దేశం అని,దేశం కోసం పని చేయటం బిజెపి కార్యకర్తకు గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాలేరు రామోజీ,కంభం లక్ష్మారెడ్డి,గుండ్ల బాలరాజ్,పల్లె మధు,వీరేశం,కొమ్మిడి దామోదర్ రెడ్డి,కొమ్మిడి సంపత్ రెడ్డి,గుండ్ల రామతీర్థ,యువ మోర్చా అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్,నాయకులు చెల్లక శ్రీధర్,భాను ప్రకాష్ రెడ్డి,నర్సింహా రెడ్డి,సగ్గు మోహన్ రావు,మంగు శ్రీనివాస్ రావు,మహిళా మోర్చా మంగు రాధిక,మమతా శర్మ,బూత్ అధ్యక్షులు అభి,పవన్ సింగ్,హర్ష,గాడిలా శశికాంత్,కట్ట మధుసూదన్,మోటే మధుసూదన్,రామకృష్ణ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మం, న్యాయం, నిస్వార్థత అనే మానవీయ విలువలకు ప్రతీక శ్రీరాముల వారి జీవితం

### శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషం, శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లాలి

### - చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):శ్రీరామ నవమి సందర్భంగా సతిసమేతంగా నియోజకవర్గంలోని పలు సీతరాముల ఆలయాలు దర్శించుకున్న చొప్పదండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ధర్మం,న్యాయం, నిస్వార్థత అనే మానవీయ విలువలకు ప్రతీక అయిన శ్రీరాముల వారి జీవితం స్ఫూర్తిదాయకం అని చొప్పదండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా నియోజకవర్గంలో పలు సీతారాముల అలయాల్లో సతీసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అయన చొప్పదండి నియోజకవర్గ ప్రజానీకానికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియ చేశారు. శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషం, శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మర్యాద పురుషోత్తముడైన రాముల వారి జీవితం, కర్తవ్య దీక్ష, ఉన్నత ఆదర్శాలు సర్వ మానవాళికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఎటువంటి విపత్కర పరిస్థితులలో అయినా సత్యానిష్ఠలతో జీవించాలన్న శ్రీరాముల వారి సుగుణాలు నేటి సమాజానికి ఆదర్శం కావాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆకాంక్షించారు.

# రామ అనే రెండు అక్షరాలు మనోహరం,మధురమైవి

### టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

### నియోజకవర్గ వ్యాప్తంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.06)జనసముద్రం న్యూస్ మేడ్చల్ నియోజకవర్గం వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,దేవాలయాలను దర్శించి సీతారాముల కల్యాణాన్ని తిలకించారు.తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.నియోజకవర్గంలో శ్రీ రామనవమి సందర్భంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవానికి పాల్గొన్న భక్తులకు,నాయకులకు,కార్యకర్తలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆ శ్రీ రాముని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.తూముకుంట మున్సిపాలిటీ దేవరయాంజిల్ శ్రీ హనుమాన్ దేవాలయం.శ్రీ ఆంజనేయ మల్లికార్జున స్వామి దేవాలయం ఘట్కేసర్ మున్సిపాలిటీ శివ రెడ్డి గూడెం.పోచారం మున్సిపాలిటీ ఆకృతి టౌన్ షిప్ లో,మూడు చింతలపల్లి మండల్ మూడు చింతలపల్లి గ్రామం శివాజీ హర హర దేవాలయం.గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం.మూడు చింతలపల్లి మండల్ లక్ష్మాపూర్ గ్రామం రాములు గుట్ట దేవాలయం కేశవరం గ్రామంలో పాల్గొన్నారు.



## శ్రీరామనవమి సందర్భంగ సీతారాముల కళ్యాణం కి విచ్చేసిన బండి

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 7 కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముందుగా అల్లాపూర్, పి ఆర్ నగర్ మోతీ నగర్ లో, భరత్ నగర్ లో, మూసాపేట ,ఫతేనగర్ ,మరియు జింకలవాడ ,దీన్ దయాల్ నగర్, మరియు బాలనగర్, బేగంపేట పలు దేవాలయాల లో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీతారాముల అన్యోన్యమైన దాంపత్యం, లక్ష్మణుని నిస్వార్థమైన సహకారం, భరతుని నిష్కళంకమైన ప్రేమ, హనుమంతుని అచంచలమైన భక్తి, దశరథరాముల మధ్య కనిపించే తండ్రీకుమారుల ప్రేమ మనందరికీ ఆదర్శం. ఆ దివ్యమైన బంధాలు ప్రజల జీవితంలోనూ ప్రతిఫలించాలని ఆకాంక్షిస్తూ, శ్రీరాముని ఆశీస్సులు ప్రజల కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ" - శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. జై శ్రీరామ్! ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్ సి సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు, మరియు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఘనంగా జరిగిన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 6, మాచర్ల.

భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మాచర్ల పట్టణం లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక అంబేద్కర్ పార్క్ సెంటర్లో బిజెపి పార్టీ జెండాను పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతికుమార్ ఎగురవేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు బొగ్గవరపు మస్తాన్రావు, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, పోకూరి కాశీపతి మాట్లాడుతూ భారతదేశ జిడిపి ని ప్రధాని మోడీ నేతృత్వంలో రెండింతలు పెరిగిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ గత ఆరు దశాబ్దాల్లో సాధించిన దాన్ని బిజెపి ఒక్క దశాబ్దంలోని డబల్ చేసిందని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీలో ప్రతి కార్యకర్తకు దేశంపై భక్తి ఉందన్నారు. ఎన్నో దశాబ్దాలుగా పట్టిపీడుతున్న చట్టాలను తొలగించిన ఘనత బిజెపికి దక్కుతుందన్నారు. ఆర్టికల్ 370, త్రిబుల్ తలాక్ తదితర బిల్లులను రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రధాని మోడీ బలమైన సంస్కరణలను చేపడుతూ భారతదేశాన్ని ప్రపంచంలో మంచి గుర్తింపు తెచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆవిర్భావ దినోత్సవ ఇంచార్జ్ శెట్టి హనుమంతరావు, ఏచూరి సురేష్, ఆలేటి సామ్యూల్, మారం వంశీకృష్ణ, లాక పేరయ్య యాదవ్, బొడ్డుపల్లి ఈశ్వరయ్య, గోపవరపు చెన్నకేశవరావు, అన్నవరపు ఏడుకొండలు, శివ కోటయ్య నాయక్, చల్ల శిరీష, చల్ల రమణ, మాచర్ల ఇందిరా, ప్రసన్న, భగత్ సింగ్ నాయక్, గోపవరపు నీరజ్, తాటిశెట్టి సాంబశివరావు, శ్రీనివాసరాజు, వెల్దుర్తి మండల అధ్యక్షుడు పిట్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణం

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.06)


జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో చైర్మెన్ టంటం లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఆంజనేయ శర్మ మాధవ చార్యులుచే స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరిపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజ నేయులు గౌడ్,గోలి పింగల్ రెడ్డి,జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీలు నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు కాసుల ఆంజనేయులు,సనాది నవీన్,మరియు మాజీ వార్డు సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు :ఎల్ ఐ సి ఏజెంట్ పాముల



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 6, మచిలీపట్నం.

ప్రముఖ జీవిత భీమా సంస్థ అయిన ఎల్ ఐ సి ఏజెంట్ పాముల రామాంజినేయులు కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు, బంధు మిత్రులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే సంఘసంస్కర్త, భారతదేశ మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి జయంతి సందర్భంగా పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.



## .శ్రీరామనవమి ప్రజల జీవితాల్లో సుఖశాంతులు నింపాలి

## శ్రీరామనవమి శుభాకాంక్షలు : యాగంటి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 6, మాచర్ల.

శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా మాచర్ల నియోజకవర్గ ప్రజలకు మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జున రావు శుభాకాంక్షలు తెలిపారు.ఈ శ్రీరామనవమి పండగ ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలను, సుఖ శాంతులను, అష్టైశ్వర్యాలు, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.



## శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రం న్యూస్ , ఏప్రిల్ 6, వెల్దుర్తి.పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి నియోజకవర్గ ప్రజలకు మరియు కూటమి నాయకులకు, కార్యకర్తలకు, మహిళా కార్యకర్తలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.



## శ్రీ సీతారాముల కళ్యాణాని వీక్షించిన దొడ్ల వెంకటేష్ గౌడ్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 7

124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ నిర్మించిన సాయిబాబా మందిరం, దత్తత్రయ కాలనీ, శివమ్మా కాలనీ, ఆశానగర్, ఎల్లమ్మబండ చౌరస్తా వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయం, ఎన్టీఆర్ నగర్, చంద్రమ్మ కాలనీ, ఆల్విన్ కాలనీ ఫేస్ 2, ధరణి నగర్, తులసి నగర్, ఆల్విన్ కాలనీ ఫేస్ 1, సాయి నగర్ వెస్ట్, ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లోని నల్లపోచమ్మ దేవాలయం, మొదలగు కాలనీ లలో కాలనీవాసులు ఏర్పాటుచేసిన శ్రీ సీతారాముల కల్యాణం మహోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జగదభిరాముడు, సకల గుణధాముడైన సీతారామచంద్రమూర్తిని స్మరిస్తూ అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో శ్రీరామనవమి పండగ జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. డివిజన్ ప్రజలందరికీ శ్రీరాముని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ అందరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, రామ భక్తులూ పాల్గొన్నారు.

# పుట్టపర్తి నియోజకవర్గంలో కన్నుల పండుగగా శ్రీరామ నవమి వేడుకలు

**కళ్యాణం కమనీయం వైభోగం**

**ఆనాడు శ్రీరాముడు రామరాజ్యం తెచ్చాడు**

**నేడు చంద్రన్న సారధ్యం లో సుపరిపాలన**

**బుక్కపట్నం ,కొత్త చెరువు లో శ్రీరామ నవమి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



కొత్త చెరువు, జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 06:-శ్రీరామ నవమి వేడుకలు ఆదివారం పుట్టపర్తి నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా జరిగాయి.కొత్త చెరువు,బుక్కపట్నం లో జరిగిన శ్రీరామ నవమి వేడుకలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కొత్త చెరువు రామాలయం లో చెరువు గట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో తేరు రథోత్సవానికి,బుక్కపట్నం లో సీతా రాముని కళ్యాణానికి మాజీ మంత్రి హాజరయ్యారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసిన మాజీ మంత్రి కి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పుట్టపర్తి నియోజవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు మాట్లాడుతూ,ఆనాడు శ్రీరాముని పాలనే నేటికీ ప్రపంచానికి ఆదర్శం అన్నారు. ఈనాడు ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో శ్రీరాముని పాలన స్ఫూర్తితో సుపరిపాలన సాగుతోందని పేర్కొన్నారు. శ్రీరాముని పాలన ప్రపంచానికి ఆదర్శ పాలనగా నిలుస్తుందని అన్నారు.భర్త శ్రీరాముడికి భార్యగా,గృహిణిగా,పిల్లలకు మాత్రుమూర్తిగా,సీతాదేవి ఏ విధంగా ఉండాలో సమాజానికి ఆదర్శ మహిళగా నిలిచారు. సమాజంలో అన్నదమ్ములుగా రామ్ లక్ష్మణ్,భరత శతృఘ్నులు లు ఎలా ఉంటారో చక్కటి ఉదాహరణ గా నిలుస్తారని కొనియాడారు. రాముడికి మంచి స్నేహితుడిగా,నమ్మిన బంటు,విశ్వాసపాత్రుడిగా ఆంజనేయుడు ఒక గొప్ప వ్యక్తిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆనాటి తారక రాముడి పాలనే శ్రీరామ రాజ్యంగా సాగిందని,నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన అదే స్ఫూర్తితో సాగిస్తున్నారని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో కొత్త చెరువు, బుక్క పట్నం మండల టీడీపీ కన్వీనర్లు శ్రీనివాసులు, రామకృష్ణ, సాలెక్కగారి శ్రీనివాసులు,శివ,నాగేంద్ర,భాస్కర్,భాషా,చింతా మల్లి రెడ్డి, గంగాధర్, బాలు,సుబ్బారెడ్డి,వంశీ సయ్యద్ అహ్మద్,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లి నాగన్న సత్రంలో శోభాయమానంగా జరిగిన రాముల వారి కళ్యాణం





జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 6, నర్సరావుపేట.పల్నాడు జిల్లా నరసరావుపేట మార్కెట్ సెంటర్ పిల్లి నాగన్న సత్రంలో వేంచేసి యున్న సీతారామాంజనేయ దేవస్థానం నందు శ్రీరామనవమి పర్వదినం సందర్భంగ రాముల వారి కళ్యాణం వేడుకను ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో, వేద మంత్రాలతో ఆలయ ప్రధాన అర్చకులు స్వామి వారి కళ్యాణం కనులవిందుగా నిర్వహించారు. ఆ తర్వాత భక్తులకు వడపప్పు, పానకం, ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లి రమేష్, అరుణ కుమారి, పిల్లి సుబ్రహ్మణ్యం, స్వర్ణ లత, జొరిగే ఆంజనేయులు, జ్యోతి, ముప్పాళ్ళ వంశీకృష్ణ, వైష్ణవి దంపతులు పీటల మీద కూర్చొని కమనీయంగా కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ, పిల్లి నాగన్న సత్రం కమిటీ సభ్యులు మిరియాల నాగ ప్రసాద్, పిల్లి నాగమునీంద్రరావు (బుజ్జీ), కాకర్ల రంగారావు మరియు ఆలయ పర్యవేక్షకులు రామిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల కొండలు, పిల్లి నాగన్న వంశీయులు పిల్లి రమాదేవి, పిల్లి కాళీ చరణ్, పిల్లి నిఖిల్, పిల్లి చందు, పిల్లి జయంత్, పిల్లి గోపి చరణ్, పిల్లి మణి, పిల్లి త్రిజేష్, పిల్లి శరన్, పిల్లి ప్రణీత్ మరియు భక్తులు పాల్గొని జయప్రదం చేశారు.

# నాలుగు ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం

**కారులో రవాణా చేస్తున్న స్మగ్లర్ అరెస్టు**

**ఆపకుండా వెళ్లిన వాహనాన్ని వెంబడించి పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు..( ఆర్ఎస్ ఏ ఎస్టీఎఫ్)...**



అన్నమయ్య జిల్లా ఇంచార్జి న్యూస్ మార్చ్ 6 జన సముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రాయచోటి %-% గడికోట మార్గంలో అక్రమంగా రవాణా చేస్తున్న నాలుగు ఎర్రచందనం దుంగలు, వాటిని రవాణా చేస్తున్న కారును స్వాధీనం చేసుకుని ఒక స్మగ్లర్ ను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ చీఫ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ గారి అధ్వర్యంలో డీఎస్పీ శ్రీ బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ సి. వినోద్ కుమార్ టీమ్ శనివారం అన్నమయ్య జిల్లా రాజంపేట డివిజన్ సానిపాయ రేంజిలోని వీరబల్లి ఫారెస్టు బీటు పరిధిలో స్థానిక ఎఫ్బీఓ జి. అనిల్ కుమార్ తో కలసి కూంబింగ్ చేపట్టారు. తరువాత రాయచోటి %-% గడికోట మార్గంలో వాహనాలను తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో ఒక కారు వేగంగా రావడంతో అప్రమత్తమైన టాస్క్ ఫోర్సు పోలీసులు కారును ఆపేందుకు ప్రయత్నించారు. కారు ఆగకుండా వెళ్లడంతో టాస్క్ ఫోర్సు పోలీసులు వెంబడించి వాహనాన్ని అటకాయించారు. దీంతో కారులో ఉన్న వ్యక్తి దిగి పారిపోయే ప్రయత్నం చేయగా, చుట్టుముట్టి పట్టుకున్నారు. కారులో చూడగా నాలుగు ఎర్రచందనం దుంగలు లభించాయి. కారులోని వ్యక్తిని అరెస్టు చేసి, కారుతో సహా ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషనుకు తరలించారు. డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్కే హెల్పింగ్ హాండ్స్ ఎన్.ఆర్.ఐ, 7 రోజులు అన్నసంతర్పణ

RK Helping Hands
RK
Hands that helps needy



కాశీనగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 06 అంతర్జాతీయ సేవా ట్రస్ట్ రిజిస్టర్ నెంబర్ 165 జీవనజ్యోతి ఆనంద నిలయం నందు ఎన్.ఆర్.ఐ ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం మానవత్వం మనందరిదీ మానవసేవే మాధవసేవ అను నినాదం పైనఆశ్రమం లో వృద్ధ మహిళలకు వృద్ధపురుషులకు దివ్యాంగులకు బాల బాలికలకుఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం దాదాపు మూడు సంవత్సరాలుగా నెలలో మూడు రోజులు ప్రత్యేక అన్నదానం ఏర్పాటు చేస్తూ గొప్ప మానవత్వం చాటుకుంటున్నారు. అందులో భాగంగా ఉగాది- శ్రీరామనవమి సందర్భంగా వారం రోజుల నుండి అనగా 31-03-2025 నుండి 06-04-2025 వరకు శ్రీరామనవమి మొదటి రోజు వరకు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం ప్రత్యేకమైన భోజనం , సాయంత్రం అందరికీ అనుకూలమైన ఆల్పాహార అన్న సంతర్పణ కొనసాగింది వారం రోజులు ప్రత్యేకమైన అన్నదాన కార్యక్రమం జరిపించారు. జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం వృద్ధులకు, దివ్యాంగులకు, బాల బాలికలకు ప్రత్యేకమైన భోజనాలను ఏర్పాటు చేసి అందరికీ వడ్డించారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య , ఫుడ్ ఆర్గనైజింగ్ కమిటీ భోజనాల (ఫుడ్) ఏజెన్సీ సిద్ధమ్మ, చైర్మన్, స్వామి ఆధ్వర్యంలో జరిపించారు దారిన వెళ్లే బాటసారులు సైతం ఆకలి తీర్చుకున్నారు అందరి ఆకలి తీర్చుట కు గొప్ప అవకాశం కల్పించారు కులం, మతం, డబ్బు, ప్రాంతం, వర్గం, రాజకీయం, సంబంధం లేని అంతర్జాతీయ సేవా ట్రస్ట్ జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ఇందులో ఏ ప్రాంతం వారైనా, ఏ వర్గం వారైనా, ఏ మతం వారైనా, ఏ కులం వారైనా, ఏ రాజకీయ పార్టీ వారైనా అన్నదానం జరిపించు గొప్ప అవకాశం కల్పిస్తున్నారని ఈ ప్రాంతంను, అప్పారావు సర్కిల్ ,కాశీ నగరం జీవనజ్యోతి ఆనంద నిలయం అని పిలవబడతారని ఇక్కడ కులం, మతం, వర్గం, ప్రాంతం, రాజకీయం, డబ్బు, ప్రస్తావనలేని అన్ని కులాల వారు, అన్ని మతాలవారు, అన్ని వర్గాల వారు వసతి పొందే గొప్ప అవకాశాన్ని అంతర్జాతీయ సేవా ట్రస్ట్ జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ స్వామి స్థాపించారని మేనేజర్ రఘురామయ్య తెలిపారు. ముఖ్య గమనిక ఏ ప్రాంతం వారైనా అన్నదానం జరిపించవలసిన వారు పుట్టిన రోజులకు పెళ్లిరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా లేదా సేవాభావముతో అన్నదానం జరిపించవలసిన వారు ఒక వారం రోజులకు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి నమోదు చేసుకోవాలని జీవనజ్యోతి ఆనందనిలయ బృందం ప్రత్యేకంగా తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్, 9703105755, 7386101853, 9030068619 ,9440883354, 8501005384,7893603901,8096480915,8688069374,



## ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

దొనకొండ ఏప్రిల్ 6 జన సముద్రం : మండల కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ సర్కిల్లో

శ్రీ ఆనందాశ్రమంలో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు శ్రీరామనవమి పురస్కరించుకొని శ్రీ ఆనందాశ్రమంలో శ్రీ భైరవానంద స్వామి పరివేక్షణలో ఆశ్రమంలో వేంచేసియున్న శ్రీ సీతా సమేత శ్రీరామచంద్రమూర్తి లక్ష్మణ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు ఉదయం 6 గంటల నుండి శ్రీ రామ అష్టోత్తరము శ్రీరామ రక్షా స్తోత్రము శ్రీరామ సహస్రనామ పూజలు చేసి వడపప్పు పానకము వివిధ రకాల పనులతో నైవేద్యంగా సమర్పించి సామూహిక హారతులు ఇచ్చారు ఆశ్రమంలో విచ్చేసి యున్న సకల దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు అలంకరణలు చేశారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు నిర్వాహకులు వడపప్పు పానకం అన్న ప్రసాద వితరణ చేశారు



## నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన భవిరిశెట్టి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 6, కారంపూడి.శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం లోని ప్రజలకు, ఆర్యవైశ్యులకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో ప్రతి శనివారం 300 మందికి శ్రీ వాసవి అన్నప్రసాద సేవా కమిటీ ద్వారా అన్నదానం చేయిస్తూ ప్రజల మన్ననలను పొందిన వ్యక్తి భవిరిశెట్టి రామారావు. ఆయన ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో మంచి మార్పును తీసుకురావాలని, అందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.



## శ్రీ గ్రంథం చెట్లను చంపేసిన గుర్తు తెలియని వ్యక్తులు

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 6లక్కిరెడ్డిపల్లి మండలం పందిళ్ళపల్లి గ్రామం సోమలవండ్లపల్లికి చెందిన సోమల రామచంద్ర అనే రైతు 90 శ్రీగంధం చెట్లను కెమికల్ వేసి చంపేసిన గుర్తు తెలియని వ్యక్తులు వివరాల్లోకి వెళ్తే సోమల రామచంద్ర అనే రైతు రెండు సంవత్సరాల క్రితం మూడు ఎకరాలలో సుమారు 250 శ్రీగంధం చెట్లను అప్పట్లోనే 3 లక్ష వరకు ఖర్చుపెట్టి నాటుకున్నాడు ఆ చెట్లు ఇప్పుడు మూడు మీటర్ల వరకు పెరిగాయని వాటిని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు కెమికల్స్ వాడి దాదాపు 90 చెట్లను చంపేశారని రైతు వాపోయాడు అధికారులు చూసి తనకు న్యాయం చేయాలని కోరుతున్నాడు



## లోక కళ్యాణం.. సీతారాముల కళ్యాణం

**- సోమరాయుని పేట ఆలయం నందు జరిగిన సీతారాముల కళ్యాణంలో శ్రీకాంత్ రెడ్డి**

రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 6 సీతారాముల కళ్యాణం లోక కళ్యాణమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.రామాపురం మండలంలోని బండపల్లె, హసనాపురం, చిట్లూరు గ్రామాల సరిహద్దులోని సోమరాయుని పేట ఆలయం నందు జరిగిన సీతారాముల కళ్యాణంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి కి నిర్వాహకులు ఆత్మీయ స్వాగతం పలికి ఆయన చేత ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువతో సత్కరించారు .శ్రీరాముని దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# వాడవాడలా రెపరెపలాడిన కాషాయం జెండా

**బోలో భారత్ మాతాకీ జై అంటూ దేశభక్తి చాటిన బిజెపి శ్రేణులు**

**ప్రధాని నరేంద్ర మోడీ జి నాయకత్వంలో దేశ భవిష్యత్తు సస్యశ్యామలం**

**బిజెపి జెండా ఆవిష్కరణలో బిజెపి మండల అధ్యక్షుడు ముక్కా రూపేష్ రెడ్డి**




అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్ ఏప్రిల్ 6 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఓబులవారిపల్లి బిజెపి మండల అధ్యక్షుడు ముక్కా రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో బిజెపి కాషాయపు జెండా ఆవిష్కరించడం జరిగింది. వివరాల్లోకి వెళితే భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఓబులవారిపల్లి మండలంలోని కొర్లకుంట, బొమ్మవరం, మంగంపేట ఏపీఎండిసి ఆర్చి మరియు ముక్క వారి పల్లి పంచాయతీ కొర్లకుంట క్రాస్ రోడ్డు వద్ద బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలసి అత్యంత వైభవోపేతంగా భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించామని ఓబులవారిపల్లి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ముక్కా రూపేష్ రెడ్డి తెలియజేశారు. ఈ జెండా ఆవిష్కరణ బాగాంగా రూపేష్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం నుండి ఈనాటి వరకు భారతదేశ భవిష్యత్తు కోసం పునాది వేసిన ఏకైక పార్టీ బిజెపి పార్టీ అని, మూడు పర్యాయాలు దేశ ప్రధానిగా సేవలందిస్తున్న నరేంద్ర మోడీ జీ నాయకత్వంలో మన దేశం ఆర్థికంగా ముందుకు వెళ్తున్న సంగతి మనకు అందరికీ తెలిసిన విషయమే ఇలా చెప్పుకుంటూ పోతే మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి దేశ భవిష్యత్తు కోసం ఆరోజు చేసిన త్యాగాలు ఈనాటికి మరవలేనివి. ఇలా భారతీయ జనతా పార్టీలోని సీనియర్ నాయకుల సేవలను గుర్తు చేసుకుంటూ కాషాయపు జెండాను వాడవాడలా ఎగరవేసి భారతీయ జనతా పార్టీ ఖ్యాతిని ప్రజలకు తెలియపరచామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు బిజెపి నియోజకవర్గ బాధ్యులు గడ్డం చెంగల్ రాజు, స్థాపన దివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు పులపత్తూరి రామసుబ్బారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు





చంగల్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,బాలాజీ, విశ్వనాథ్ నాయకుడు మరియు భాజపా నాయకులు రెడ్డయ్య, వేణుగోపాల్ రెడ్డి, రవీంద్రారెడ్డి,సురేష్ రాజు, జనార్ధన్ రెడ్డి, కేశవరాజు, నరసింహ, సురేంద్ర,రామరాజు,సుబ్రహ్మణ్యం వీరితోపాటు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భారీ విరాళంతో శ్రీరామనవమి జయంతి జరిపించిన దాన కర్ణుడు గుత్తి రెడ్డి హరినాథ్ రెడ్డి



మంగంపేట జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 0 6 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామపంచాయతీ మంగంపేట కాపు పల్లె ప్రముఖ వ్యాపారవేత్త దాన కర్ణుడు గుత్తి రెడ్డి శ్రీరామనవమి జయంతి గ్రామములో అంగరంగ వైభవంగా జరిపించాలని భారీ విరాళం అందించి పురోహితులు యువ స్వామీజీ లలో మండలంలోని విద్యావేత్త చిన్న ఓరంపాడు నివాసులు కళాధర్ స్వామి పురోహితులుగా అద్భుతంగా మహోన్నతంగా శ్రీరామ కళ్యాణం జరిపించి, అనంతరం భారీ అతి భారీ అన్నదానం జరిపించి మండలంలోని కాక నియోజకవర్గంలో ఎక్కడా జరగని విధంగా అంగరంగ వైభవంగా శ్రీరామనవమి ఉత్సవాలను జరిపించిన గొప్ప దాన కర్ణుడు దయామయుడు ప్రముఖ వ్యాపారవేత్త గుత్తి రెడ్డి హరినాథ రెడ్డి, స్థానిక గ్రామస్తులు పోలి సుబ్రహ్మణ్యం రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, వాయుపుత్ర రమణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి మరియు ప్రముఖ కాంట్రాక్టర్లు వ్యాపారవేత్తలు లారీ ఓనర్స్ అసోసియేషన్లు ఫైనాన్స్ అసోసియేషన్స్ బృందాలు మరియు గ్రామస్తులు మరియు ఇతర ప్రాంతాల వారు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతం గా జరిపించారు



# ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు

**శాస్త్రోక్తంగా ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ**

**ఏప్రిల్ 6న ధ్వజారోహణం**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఏప్రిల్ 6 జనసముద్రం న్యూస్

ఉమ్మడి కడప జిల్లా, 2025 ఏప్రిల్ 05:-ఒంటిమిట్టలోని శ్రీకోదండరామస్వామివారి ఆలయం వార్షిక శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది... ఈ ఆలయానికి పురాతన, చారిత్రక ప్రాశస్త్యం ఉంది, ఒకే శిలపై సీతారామ లక్ష్మణ దేవతామూర్తులు ఉండడం వల్ల ఒంటిమిట్టను ఏకశిలానగరం అని కూడా అంటారు... ఏప్రిల్ 6 నుండి 14వ తేదీ వరకు జరుగనున్న వార్షిక శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు శనివారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, పరివార దేవతలకు తిరుమంజనం నిర్వహించారు. అనంతరం మూలవర్లకు వ్యాసాభిషేకం, ఆరాధన, అర్చన చేశారు. సాయంత్రం 6 నుండి అర్చకుల వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చి విష్వక్సేన పూజ, కలశం ప్రతిష్ట, కలశపూజ, వాసుదేవ పుణ్యాహవచనం, కంకణధారణ చేశారు. అనంతరం పుట్టమన్ను సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏప్రిల్ 6న ధ్వజారోహణంతో శ్రీ కోదండరామ స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9.30 నుండి 10.15 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం జరుగనుంది. రాత్రి 7 నుండి 9 గంటల వరకు శేష వాహనసేవ జరుగనున్నాయి.




# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

రాయచోటి ఏప్రిల్ 6,( జనసముద్రం న్యూస్) ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రాయచోటి లోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం గారు మరియు ఉప విద్యాశాఖ అధికారి శివప్రకాష్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం 10వ తరగతి మూల్యాంకన విధులకు హాజరైన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు వడపప్పు,పానకం ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆపస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ శ్రీరాముని జీవితం ప్రతి మానవాళికి ఆదర్శం అని, ఎన్ని కష్టాలు, ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ధర్మ పాలన చేసినటువంటి శ్రీరాముడు ప్రతి మానవాళికి స్ఫూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మధుమతి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు, జిల్లా సహాధ్యక్షులు నాగేంద్రబాబు, జిల్లా కార్యదర్శి బాలాజీ, మహిళా కన్వీనర్ శైలజ, శ్రీను,రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## కమనీయం, కళ్యాణం. లోక కళ్యాణం సీతారాముల కళ్యాణం.

**రామాపురం మండలం లోని సోమరాయుని పేట ఆలయం నందు జరిగిన సీతారాముల కళ్యాణంలో మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

సీతారాముల కళ్యాణం లోక కళ్యాణమని మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు రామాపురం మండలంలోని బండపల్లె, హసనాపురం, చిట్లూరు గ్రామాల సరిహద్దులోని సోమరాయుని పేట ఆలయం నందు జరిగిన సీతారాముల కళ్యాణంలో రామాపురం మండలం యువ నాయకులు గాలివీటి సురేంద్ర రెడ్డి దేవదర్శన్ రెడ్డి చింతపించల రామకృష్ణ గౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి నిర్వాహకులు ఆత్మీయ స్వాగతం పలికి ఆయన చేత ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువతో సత్కరించారు.శ్రీరాముని దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



## ఘనంగా TV 5 హిందూ ధర్మం పంచాంగం ఆవిష్కరణ

రాయచోటి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 6 రాయచోటిలోని మండిపల్లి భవన్ లో %ఒఎ%5 హిందూ ధర్మం ఆధ్వర్యంలో ప్రచురించిన విశ్వ వసునామ సంవత్సర ఉగాధి పంచాంగాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలి రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియచేసిన మంత్రి ప్రజలు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు TV 5 హిందూ ధర్మం యాజమాన్యానికి అభినందనలు తెలియజేసిన మంత్రి మండిపల్లి





## శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం

**శ్రీ సీతారాముల కళ్యాణానికి 6 వేల పైచిలుకు మంది భక్తులు హాజరు**

**భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక వసతులు కల్పించిన మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు**

రాయచోటి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 6:-శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాయచోటి పట్టణం, ఎన్జీవో కాలనీలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.శ్రీ సీతారాముల కల్యాణానికి జిల్లా నలుమూలల 6 వేల పై చిలుకు మంది భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రత్యేక అలంకరణలతో స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు, రాయచోటి నియోజకవర్గ ప్రజలకు, ప్రతి ఒక్కరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు

## ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రామాపురం, సముద్రం న్యూస్ ఏప్రిల్ 6:-రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం రామాపురం మండలం, చిట్లూరు గ్రామం పాలన్నగారిపల్లె శ్రీరామనవమి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జగదాంబ సెంటర్ శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన మంత్రి

**అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

రాయచోటి, జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 6:-శ్రీరామనవమి పండుగ సందర్భంగా రాయచోటి పట్టణంలోని జగదాంబ సెంటర్ నందు ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో ఆదివారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రివర్యులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... శ్రీరామనవమి పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామివారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ప్రజలకు శ్రీరామనవ శుభాకాంక్షలు తెలిపారు.



# శ్రీరామనవమి సందర్భంగా పులిహోర, పానకం పంపిణీ



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 6, దుర్గి.
శ్రీరామనవమి పండుగ సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్లనియోజకవర్గం దుర్గిలో ఎన్డీఏ కూటమి నాయకులు పులిహోర, పానకం పంపిణీ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేసిన గొడవర్తి.విద్యాసాగర్



జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఏప్రియల్ 06,
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కన్నాపురం గ్రామంలో ఎన్డీఏ కూటమి నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు కన్నాపురం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి.విద్యాసాగర్ శ్రీరామనవమి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పండుగ ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలను, సుఖశాంతులను ,సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.

# టీడీపీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేస్తున్న షఫీ నాయక్ బృందం

లక్కిరెడ్డిపల్లి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 6
లక్కిరెడ్డిపల్లి మండలం పంచాయతీలో 18వ నంబరు బూతుకు సంబంధించి టీడీపీ సభ్యత నమోదు కార్డులను రాజంపేట డాక్టర్ సెల్ ప్రధానకార్యదర్శి, బూతు ఇంచార్జ్ ఎస్.ఎం.డి. షఫీ నాయక్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్యకర్తలకు అండగా చేపట్టిన ఐదు లక్షల ప్రమాద బీమా సభ్యత్వ కార్డులను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ది, ఆయన సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాదొడ్డి ఆదేశాల మేరకు 18వ బూతులోని కార్యకర్తలకు, తాసిల్దార్ కార్యాలయానికి వెనుక వీధిలోని కార్యకర్తలకు టిడిపి సభ్యత నమోదు కార్డులను పంపిణీ చేశామన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ సభ్యత కార్డు తీసుకున్న వారికి



తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు.
ఈ కార్యక్రమంలోషేక్ అహ్మద్. కదిరి నరేష్.ఈశ్వర్. భాస్కర్. పవన్ కుమార్.సుభాన్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగ రంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం

– శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ శాంతి.సౌభాగ్యాలతో వర్ధిల్లాలి గ్రాడ్యుయేట్ కమిటీ అధ్యక్షులు జెజ్జరీ రాము

జనసముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం ఏప్రిల్ 6:
గంగారం మండల కేంద్రములోని జెజ్జరీ వారి గుంపు లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా గంగారం గ్రాడ్యుయేట్ కమిటీ అధ్యక్షులు జే.రాము ప్రచార కమిటీ సభ్యులు ఎదల్లపల్లి శంకర్ మెంతినీ సురేష్ బాలయ్య గ్రామ పెద్దలు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.గ్రాడ్యుయేట్ కమిటీ అధ్యక్షులు రాము మాట్లాడుతూ.
సీతారాముల అన్యోన్యమైన దాంపత్యం.లక్ష్మణుని నిస్వార్ధమైన సహకారం.భరతుని నిష్కలంకమైన ప్రేమ. హనుమంతుని అచంచలమైన భక్తి.దశరథరాముల మధ్య కనిపించే తండ్రికుమారుల ప్రేమ మనందరికీ ఆదర్శం.ఆ దివ్యమైన భందాలు ప్రజల జీవితంలోనూప్రతిఫకించాలని ఆకాంక్షించారు.
శ్రీరాముని ధర్మం.న్యాయం.నిశ్వర్తత అనే మానవీయ విలువలకు ప్రతేక అయిన శ్రీరాముల వారి జీవితం



స్ఫూర్తిదాయకం అని శ్రీరాముని ఆశీస్సులు ప్రజల కుటుంబ సభ్యులపై ఎల్లపుడూ ఉండాలని పూజిస్తూ.రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ మహోత్సవంలో గ్రామ పెద్దలు సమ్మయ్య పాపారావు ముత్తయ్య భద్రయ్య. బక్కయ్య రమేష్ మహిళలు లక్ష్మి.రజిత.నాగమణి.జీవిత విద్యార్థులు పూజారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నల్లమాడలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం

# రామాలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



నల్లమాడ,జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 06:–
నల్లమాడ మండలంలోని ఆదివారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవం ఘనంగా నిర్వహించారు.వచ్చినటువంటి భక్తులు సీతారాములవారికి పూలు,కాయ కర్పూరాలు సమర్పించి తమ కోరికల నెరవేరాలని మొక్కులను మొక్కుకున్నారు.
సీతారాముల కళ్యాణం అనంతరం వచ్చినటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలు,అన్నదాన కార్యక్రమం మరియు పొరకాల క్రాంతి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పానకాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీరామాలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు ఆదిమూలం గోపాలయ్య,కరణం రమేష్ బాబు,పొరకల రమణ, లక్ష్మీనారాయణ గుప్త,గోవింద్ రెడ్డి,డాక్టర్బుట్టినాగభూషణంనాయుడు,పోరకలరామాంజి ,ఎల్ఐసి ఆదినారాయణ,ఎం రఘునాథరెడ్డి,ఏ రమేష్, రిటైర్డ్ టీచర్ లక్ష్మన్న,ఏ అశోక్,కే శంకర్,మైలే శంకర, డైరెక్టర్ నరసింహులు,ఏ చంద్రశేఖర్ రెడ్డి,పొరకల నాగరాజు,భజన మండలి సభ్యులు పల్లపు శ్రీరాములు, పోరుకల రామాంజి,కే శంకర,గంగ రత్నమ్మ,ఆదిమూలం కుటుంబ సభ్యులు,మైలే రామచంద్ర, డీలర్ శంకర, నల్లమాడమండల ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డ మనుగు రవికుమార్ కి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన దాసుల సంఘం

జనసముద్రంన్యూస్ పోలవరం ప్రతినిధి
ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం శ్రీరామనవమి సందర్భంగా జీలుగుమిల్లి దాసుల సంఘం గడ్డమనుగు రవికుమార్ ని కలిసి శ్రీరామనవమి శుభాకాంక్షలు దాసుల సంఘం తరపున తెలియజేయడమైనది ఈ సందర్భంగా రవికుమార్ జీలుగుమిల్లి మండల ప్రజలకు పోలవరం నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలుతెలియపరిచినారు
అందరూసుఖసంతోషాలతోఅష్టైశ్వర్యాలతో తులతూగాలని నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడవాలని ఆకాంక్షిస్తూ నాన్ను తెలియపరిచారు



# శ్రీరామనవమికి భద్రాచలం వచ్చిన ముఖ్యమంత్రి పేదవాని ఇంట సన్న బియ్యంతో వండిన ఆహారం స్వీకరించారు.

జన సముద్రం న్యూస్ ఏప్రియల్ 6
బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం
ఉగాది పండుగ నుండి తెల్ల రేషన్ కార్డు ఉన్న వినియోగదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కిలో ఒక్క రూపాయి చొప్పున సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అందిస్తున్న విషయం తెలిసినదే, శ్రీరామనవమి రోజున జరుగుతున్న శ్రీ సీతారాముల కళ్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు ముత్యాల తలంబ్రాలు స్వామివారికి సమర్పించడానికి భద్రాచలం వచ్చారు.
శ్రీరాముడు శబరి ఇంటి వద్ద పండ్లు స్వీకరించినట్లుగా సారపాక సమీపంలో ఉన్న తాళ్ల గుమ్మూరు గ్రామంలో0 పేదవాని (బూరం. శ్రీనివాసరావు )గృహంలో సన్న బియ్యంతో వండిన భోజనం స్వీకరించారు. ఈ సందర్భంగా గృహ



యజమానితో ప్రభుత్వం ఇప్పుడు సప్లై చేస్తున్న సన్న బియ్యం ఏ విధంగా ఉన్నాయి మొదలగు విషయాలు తాను భోజనం చేసిన ఇంటి యజమానిని అడిగి తెలుసుకున్నారు.
ముఖ్యమంత్రితో పాటు ఉపముఖ్యమంత్రి, ఇతర



మంత్రులు, పినపాక, భద్రాచలం శాసనసభ్యులు, స్థానిక ఎంపీ మొదలగువారు సీఎంతో పాటు భోజనం చేశారు.
సీఎం గారికి వడ్డించే పదార్థాలు వ్యవసాయ మంత్రి శ్రీ తుమ్మల ముందుగా పరిశీలించారు.

# సీతారామచంద్రమూర్తిని స్మరిస్తూ అనంత కోటి భక్తజనం అత్యంత వైభవంగా,భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ శ్రీరామనవమి

### –మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.06)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్
మున్సిపల్ ఘనపూర్,కొండాపూర్,శివారెడ్డి గూడా, గీతమందిరం,వెంకటేశ్వరస్వామి ఆలయం మరియు వివిధ ఆలయాల్లో శ్రీరామ నవమి సందర్భంగా ఏర్పాటు చేసిన స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న



ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్.
ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ జగదభిరాముడు, సకల గుణధాముడైన సీతారామచంద్రమూర్తిని స్మరిస్తూ అనంత కోటి భక్త జనం అత్యంత వైభవంగా,భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండగ శ్రీరామనవమి.ప్రతి వాడాలో రాములోరి పండగను జరుపుకునేందుకు యావత్ దేశం సిద్ధమైంది. ఇప్పటికే రామయ్య కళ్యాణానికి ఊరూర మండపాలు వెలిశాయి.మరి ఈ పర్వదినాన మీ బంధువులకు,స్నేహితులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు సాధారణంగా తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మమతా గౌడ్,మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్,మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి,బర్ల దేవేందర్ ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నాగరాజు ముదిరాజ్,నాయకులు గోదా గణేష్ యాదవ్,పైల లత,నర్సింహా రెడ్డి, పూజారులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం

# సంకూరి లలిత - హనుమంతరావు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.06) జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది.అనంతరం సంకూరి లలిత – హనుమంతరావు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కళ్యాణంలో పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి –ఇందిరా దంపతులు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్,పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు,గ్రామ పెద్దలు సంకూరి ఆంజనేయులు,సంకూరికృష్ణ,సంకూరి బాలయ్య, సుంకరి యాదిరెడ్డి,ఆముదాల చంద్రయ్య గౌడ్, కటికం సత్తయ్య,మడ్డి నరసింహ గౌడ్,మాజీ



ఉపసర్పంచ్ ఎర్రబోతు కృష్ణ,మాజీ వార్డు సభ్యులు కొరిమిల్ల కృష్ణారెడ్డి,సంకూరి శ్రీకాంత్ రావు,కడారి మహేష్,నాయకులుకొలిచెలిమ ఐలయ్య,తంతరపల్లి రామచందర్ గౌడ్,కొలిచెలిమ ప్రభాకర్,బండారు నరసింహస్వామిగౌడ్,ఆముదాలమల్లేష్ గౌడ్, రవికుమార్గౌడ్,తంతరపల్లిభాస్కర్ గౌడ్,కోలిచెలిమ దయాకర్,దేవరకొండరాములు,ఆముదాలరాజేందర్ గౌడ్,శివకుమార్ గౌడ్,పాండు గౌడ్,ఆముదాల



శ్రీధర్ గౌడ్,గొట్టిముక్కల నరేందర్ రెడ్డి,ఆముదాల శ్రీకాంత్ గౌడ్,పొగాకు పరమేష్,కొలిచెలిమ మల్లేష్,గొట్టిముక్కల సురేందర్ రెడ్డి,కొలిచెలిమ బాలరాజు,కుంచారపు కృష్ణ,వంగూరి బాలరాజు యాదవ్,కడారివెంకటేష్,కొలిచెలిమరాజు,ఆముదాల సంతోష్ గౌడ్,కొలిచెలిమ వెంకటేష్,కటికం మధు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కదిరిలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




కదిరి,జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 06:
భారతీయ జన తాపార్టీ ఆవిర్భా వదినోత్సవ సందర్భంగా ఆదివారం కదిరి పట్టణంలోని సైదాపురం ఆంజనేయస్వామి దేవస్థానం ముందు బిజెపి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.1980 ఏప్రిల్ ఆరో తేదీన దివంగత మాజీ ప్రధానమంత్రి



అటల్ బిహారి వాజ్పేయి అధ్యక్షతన ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీ అప్పటినుంచి ఇప్పటివరకు ఎదురైనటువంటి ఆటుపోట్లు ఎదుర్కొన్న సవాలు గురించి మాట్లాడుతూ నేడు దేశంలో అధికారంలో ఉంటూ పేద ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన అనేక పథకాలు పై ఈరోజు మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రోద్దం ఉత్తమ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బుదిలి సుదర్శన్,ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి కుటాగుల్ల వెంకటేష్,ఆర్గానిక్ శరత్ కుమార్రెడ్డి,జిల్లాఉపాధ్యక్షులుడిఎల్ ఆంజనేయులు, గిరిజమ్మ ,జిల్లా కార్యదర్శి నాగార్జున,జోనల్ ఇంచార్జ్ హరి నాయక్,సీనియర్ నాయకులు జెట్టి ఆంజనేయులు,మాజీ పట్టణ అధ్యక్షులు నందిశెట్టి బాబు,మైనార్టీ నాయకులు షేక్ మైనుద్దీన్,ఎస్సీ మోర్చాజిల్లాఅధ్యక్షులు ఆనంద్,సీనియర్ నాయకులు ఎన్ పి కుంట ఉత్తమ్ రెడ్డి,టెంకాయల కిష్టప్ప, అసెంబ్లీకోకన్వీనర్ఆదినారాయణ,సుమో తిమ్మరాజు, ఓబిసి మోర్చా శ్రీనివాసులు,ఆవుల శ్రీనివాసులు, రామయ్య,ఫక్రుద్దీన్,నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీరాంపురంతండా లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 6, వెల్దుర్తి.
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని శ్రీరాంపురం తండా గ్రామం నందు శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్, టిడిపి నాయకులు ఉప్పుతోళ్ల రామకృష్ణ ల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారి దర్శనార్థం విచ్చేసిన భక్తులకు తీర్థ



ప్రసాదాలను అందజేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, టిడిపి నాయకులు,



కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీరాముని పాలనే మనకు ఆదర్శం








**- అందుకు చంద్రబాబు పాలనే నిదర్శనం**
**- కరావులపల్లి తండా లో ఎద్దుల బండి పోటీల్లో పాల్గొన్న మంత్రి సవిత,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,గుజరాత్ ఇన్ కమ్ టాక్స్ ఆడిషనల్ డైరెక్టర్ విశాలవత్ ,**

పుట్టపర్తి,జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 06:- శ్రీరాముని పాలనే మనకు ఆదర్శం అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గోరంట్ల మండలం కరావుల పల్లి తండా లో శ్రీరామ నవమివేడుకల సందర్భంగా ఆదివారం నిర్వహించిన ఎద్దుల బండి పోటీలకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితా తో పాటు , గుజరాత్ ఇన్ కమ్ టాక్స్ అడిషనల్ డైరెక్టర్ విశాల వత్ ,జాయింట్ కమిషనర్ రమేష్ ,తెలంగాణ సిఐడి డిజిపి నారాయణ నాయక్ ,కర్ణాటక మాజీ మంత్రి పరమేష్ నాయక్ తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాముని రామరాజ్యం ఏ విధంగా సాగిందో నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన అదే స్ఫూర్తితో సాగుతోందని తెలిపారు.

రైతు బాగుంటే రాజ్యం బాగుంటుంటుందనే నానుడిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్షరాల నిజం చేస్తున్నారని తెలిపారు.హంద్రీ నీవా ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం అన్నారు.ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు వస్తే మరో కోస్తా ఆంధ్రగా రాయలసీమ ప్రాంతం మారుతుందని పేర్కొన్నారు.ఈ శ్రీరామనవమి వేడుకలు అత్యంత అద్భుతంగా నిర్వహించారని నిర్వాహకులు సునీత శంకర్ లాల్ నాయక్ శ్రీనివాస్ నాయక్ మరియు గ్రామస్తులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి టీడీపీ కన్వీనర్ విజయకుమార్,మాజీ జెడ్పీటీసీ శ్రీరామ్ నాయక్, వైస్ ఎంపిపి బొమ్మయ్య కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డిండిలో అంగరంగ వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణం







జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 06: డిండి : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండలంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఊరూరా ఆదివారంఅంగరంగవైభవంగా నిర్వహించుకున్నారు. డిండి పట్టణంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలోసీతారాములకళ్యాణంమహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

గాదె కుమారస్వామి,ఎలకుర్తి మల్లేష్ దంపతులు దగ్గరుండి కళ్యాణ మహోత్సవాన్ని జరిపించి, సీతారాముల స్వాములవారికి తలంబ్రాలు పోశారు.

ఈ సందర్భంగా పురోహితులు చెరుకుపల్లి శ్రీనివాసులు దేవాలయంలో స్వాములవారికి ప్రత్యేక పూజలునిర్వహించి,వేదమంత్రాలుచదివి,భాజాభజంత్రీల నడుమ కళ్యాణ మహోత్సవాన్ని చేశారు.

కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు హనుమాన్ల కేశవులు,ఆమనగంటి కృష్ణ, ముమ్మడి రమేష్,మేకల కాశన్న,గుర్రం రాములు,ము మ్మడి సురేష్,కాయితి పర్వత్ రెడ్డి,వంగాల బాల్ రెడ్డి,కాయితి శేఖర్ రెడ్డి, తుమ్మల దామోదర్ రెడ్డి, బద్దెల తిరుపతయ్య,ఎలకుర్తి వేణుగోపాల్,గంజి బాలయ్య,ఎలకుర్తి జగన్,గాదె నరేందర్,గుర్రం సురేష్,ముచ్చర్ల విజయ్,కాసుల ఐలేష్ చారి,బల్మూరి వెంకటయ్య,శ్రీనివాస్‌చారి,సముద్రాలరమేష్,గొడుగు కృష్ణయ్య,బికుమాండ్ల పరమేష్,బుష్పాక బాలయ్య, కానుగలశీను,కామాజిబాల్‌లింగం,రాములు,బికుమాండ్ల మధు,సూదిని రాజేందర్ రెడ్డి,బికుమాండ్ల రంగయ్య,జూలూరి మహేష్, దుబ్బ లక్ష్మారెడ్డి,పోల రాంబాబు,ఎలకుర్తిసంతోష్, ఎలకుర్తి నవీన్, మహిళలుగ్రామప్రజలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# డిండిలో ప్రభుత్వ బడిపిల్లల ప్రతిభ



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 06: డిండి : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలకు సంబంధించి ఇటీవల వెలువడిన ఫలితాలలో నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన 10 మంది విద్యార్థులు వివిధ గురుకులాల్లో సీట్లు సాధించి సత్తాచాటారు.సీట్లు సాధించిన వారిలో కుకూడాల తేజ శ్రీ,ఋషిపాక విశాల్, ఎండీ.మొయిన్,అవుట తేజ శ్రీ,నీరటి శాన్వి,కొండపల్లి పల్లవి,గంధం జశ్వంత్, రామవత్ కావ్య,గుండామోని అశ్విత,ఎస్.కె సోఫియాన్ ప్రతిభ కనబరిచారు.
ప్రతిభకనపరచినవిద్యార్థులనుపాఠశాలప్రధానోపాధ్యాయులురామారావు,ఉపాధ్యాయులు సందీప్,షహీన్,బుజ్జిరాణి, శ్వేత,తరుణ్,ఆంజనేయులు మరియు గ్రామ ప్రజలు అభినందించడం జరిగింది.







